# ఇండియన్ పాలిటీ

## భారత రాష్ట్రపతి – ఉపరాష్ట్రపతి

**1.** భారత రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతుల ఎన్నికల పిటిషన్‌ను విచారించే అధికారం ఎవరికి ఉంటుంది?

ఎ) పార్లమెంటరీ కమిటీ  బి) సుప్రీంకోర్టు

సి) లోక్‌సభ  డి) కేంద్ర కేబినెట్

**2.** 'రాష్ట్రపతి పార్లమెంటును ఉద్దేశించి ప్రసంగించవచ్చు' అనేదాన్ని ఏ నిబంధన సూచిస్తుంది?

ఎ) 89  బి) 88  సి) 87  డి) 86

**3.** కిందివాటిని సరిగా జతపరచండి.

1. బాబ్రీ మసీదు విధ్వంసం నాటి రాష్ట్రపతి  ఎ) ఆర్. వెంకటరామన్
2. 'My Presidential Years' గ్రంథ రచయిత  బి) సర్వేపల్లి రాధాకృష్ణన్
3. 'Wings of Fire' గ్రంథ రచయిత  సి) శంకర దయాళ్ శర్మ
4. 'Hindu View of Life' గ్రంథ రచయిత  డి) అబ్దుల్ కలామ్

ఎ) 1-సి, 2-ఎ, 3-డి, 4-బి;  బి) 1-ఎ, 2-సి, 3-బి, 4-డి

సి) 1-డి, 2-బి, 3-ఎ, 4-సి  డి) 1-బి, 2-డి, 3-ఎ, 4-సి.

**4.** 'ఒక రాష్ట్ర అసెంబ్లీ రద్దు అయినందువల్ల రాష్ట్రపతి ఎన్నిక జరపవచ్చా లేదా' అని రాష్ట్రపతి వి.వి.గిరి సుప్రీంకోర్టు సలహా కోరారు. అప్పుడు ఏ రాష్ట్ర అసెంబ్లీ రద్దయింది?

ఎ) గుజరాత్  బి) ఆంధ్రప్రదేశ్  సి) కర్ణాటక  డి) బిహార్

**5.** రాష్ట్రపతి ఎన్నికలు పూర్తయిన తర్వాత ఆర్టికల్ – 71 ప్రకారం ఎన్ని రోజుల్లోపు ఎన్నికలపై పిటిషన్ వేయాలి?

ఎ) 60  బి) 90  సి) 50  డి) 30

**6.** రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతుల ఎన్నికల పిటిషన్‌పై కనీసం ఎంతమంది నియోజకులు సంతకం చేయాలి?

ఎ) 50  బి) 20

సి) 60  డి) ఎవరూ సంతకం చేయనవసరం లేదు

**7.** 'రాష్ట్రపతి ఎన్నికపై సవాలు చేయడానికి, పోటీ చేసిన వారు అయి ఉండాలి, లేదా ఎన్నికల గణంలో సభ్యుడైనా అయి ఉండాలి' అని సుప్రీంకోర్టు ఏ సంవత్సరంలో తీర్పు చెప్పింది?

ఎ) 1954  బి) 1955  సి) 1956  డి) 1957

**8.** కిందివాటిలో సరైంది ఏది?

ఎ) రాజ్యాధినేత రాష్ట్రపతి

బి) ప్రభుత్వాధికారాలు వాస్తవంగా చెలాయించేది ప్రధాని, మంత్రి మండలి

సి) ప్రధాని, మంత్రి మండలిని వాస్తవాధికారులుగా చెప్పవచ్చు

డి) పైవన్నీ సరైనవే

**9.** తక్కువ కాలం రాష్ట్రపతి పాలనలో ఉన్న రాష్ట్రం ఏది?

ఎ) ఆంధ్రప్రదేశ్  బి) కర్ణాటక  సి) ఒడిశా  డి) గుజరాత్

**10.** కేంద్ర ప్రభుత్వం ఇచ్చే గౌరవ బిరుదుల ప్రధాన కమిటీ ఛైర్మన్ ఎవరు?

ఎ) రాష్ట్రపతి  బి) ప్రధాని

సి) ఉపరాష్ట్రపతి  డి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి

**11.** ఉపరాష్ట్రపతిని పదవి నుంచి తొలగించడానికి మహాభియోగ తీర్మానాన్ని ఏ నిబంధన సూచిస్తుంది?

ఎ) 67 (బి)  బి) 68(బి)  సి) 69 (బి)  డి) 66 (బి)

**12.** కిందివాటిలో సరైన దాన్ని సూచించండి.

ఎ) ఉప రాష్ట్రపతిపై మహాభియోగ తీర్మానాన్ని ముందుగా లోక్‌సభలోనే ప్రవేశపెట్టాలి.

బి) ముందుగా రాజ్యసభలోనే ప్రవేశపెట్టాలి

సి) ఏ సభలోనైనా ప్రవేశపెట్టవచ్చు

డి) ఉభయసభల ఉమ్మడి సమావేశంలోనే ప్రవేశపెట్టాలి.

**13.** ఉప రాష్ట్రపతి నిబంధన 69 ప్రకారం ఎవరి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయాలి?

ఎ) రాష్ట్రపతి  బి) ప్రధాని

సి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి  డి) లోక్‌సభ స్పీకర్

**14.** ఇప్పటివరకు రెండు పర్యాయాలు ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వర్తించింది ఎవరు?

ఎ) వి.వి.గిరి  బి) శంకర్‌దయాళ్ శర్మ

సి) సర్వేపల్లి రాధాకృష్ణన్  డి) బి.డి.జెట్టి

**15.** కిందివాటిలో సరైందేది?

1) ఉప రాష్ట్రపతిపై మహాభియోగ తీర్మానం లోక్‌సభ పరిశీలనలో ఉన్నప్పుడు అతడు రాజ్యసభ ఛైర్మన్‌గా వ్యవహరించవచ్చు

2) మహాభియోగ తీర్మానం లోక్‌సభ పరిశీలనలో ఉండగా ఉప రాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్‌గా వ్యవహరించకూడదు

ఎ) 2 మాత్రమే సరైంది  బి) 1 మాత్రమే సరైంది

సి) 1, 2 రెండూ సరైనవి  డి) 1, 2 రెండూ సరైనవి కావు

**16.** ఉప రాష్ట్రపతి ఎన్నికపై ఇప్పటివరకు ఎన్నిసార్లు కోర్టులో సవాలు చేశారు?

ఎ) ఇంతవరకు సవాలు చేయలేదు  బి) అయిదుసార్లు

సి) మూడుసార్లు  డి) రెండుసార్లు

**17.** రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్‌గా పనిచేసి, రాష్ట్రపతి అయిన ఏకైక వ్యక్తి ఎవరు?

ఎ) ప్రతిభా పాటిల్  బి) వి.వి. గిరి  సి) శంకరదయాళ్ శర్మ  డి) మీరాకుమార్

**18.** మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా, ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా, దేశ ఉప రాష్ట్రపతిగా, పనిచేసి రాష్ట్రపతి అయిన వారెవరు?

ఎ) జ్ఞానీ జైల్‌సింగ్  బి) శంకర్‌దయాళ్ శర్మ  సి) బి.డి.జెట్టి  డి) వి.వి.గిరి

**19.** పదవిలో ఉండగా మరణించిన ఏకైక ఉప రాష్ట్రపతి ఎవరు?

ఎ) బి.డి. జెట్టి  బి) భైరావ్‌సింగ్ షెకావత్

సి) కృష్ణకాంత్  డి) జాకీర్ హుస్సేన్

**20.** 'రాజ్యసభ ఛైర్మన్‌గా పనిచేస్తున్నందుకు ఉప రాష్ట్రపతికి వేతనం లభిస్తుంది' అని తెలిపే రాజ్యాంగ నిబంధన ఏది?

ఎ) 90  బి) 95  సి) 96  డి) 97

**21.** ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వర్తించి, రాష్ట్రపతి కానివారు ఎవరు?

ఎ) భైరాంసింగ్ షెకావత్ బి) కె. కృష్ణకాంత్

సి) హిదైతుల్లా డి) పై ముగ్గురూ

**22.** కిందివాటిలో సరైందేది?

1) ఉప రాష్ట్రపతి పదవీ కాలం అయిదేళ్లు పూర్తయిన తర్వాత కొత్త ఉప రాష్ట్రపతి ఎన్నికయ్యేంత వరకూ కొనసాగుతారు.

2) అలా కొనసాగడానికి వీలు లేదు.

ఎ) 2 మాత్రమే సరైంది బి) 1 మాత్రమే సరైంది

సి) 1, 2 సరైనవే డి) 1, 2 సరికావు

**జవాబులు**

**1-బి; 2-డి; 3-ఎ; 4-ఎ; 5-డి; 6-బి; 7-డి; 8-డి; 9-బి; 10-సి; 11-ఎ; 12-బి; 13-ఎ; 14-సి; 15-బి; 16-డి; 17-ఎ; 18-బి; 19-సి; 20-డి; 21-డి; 22-ఎ.**

**రచయిత: మెరుపుల నారాయణమూర్తి**

www.eenadupratibha.net
www.eenadupratibha.net